

దుందుభీపై వంతెన నిర్మాణానికి రూ.100 కోట్లు

అచ్చంపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని మన్నేవారిపల్లి, దేవరకొండ మధ్య దుందుబీ వాగుపై వంతెన నిర్మాణం, రోడ్డు మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.100కోట్లు మంజూరు చేసిందని ఇరిగేషన్ డీఈ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వంతెన నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన తదితర అంశాలతో కూడిన డీపీఆర్‌ను ప్రభుత్వానికి నివేదించినట్లు ఆయన తెలిపారు. హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు విషయం తెలిసిన స్థానికులు ప్రయాణ కష్టాలు తొలగుతాయని హర్షం వక్తం చేశారు.

ఊరికి సాయమై.. విజ్ఞాన కేంద్రమై...

ఊరిలో ఎక్కువగా లేకపోయినా గ్రామ అంశాల్లో సాయంగా సురవరం



సంక్రాంతి పండుగ సందర్భంగా కంచుపాడుకు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులతో సురవరం సుధాకర్‌రెడ్డి

- గొప్ప నేతను కోల్పోవడంతో స్వగ్రామం కంచుపాడులో విషాదఛాయలు
- తండ్రి వెంకట్రామిరెడ్డి పేర ఊరిలో విజ్ఞాన కేంద్రం, ఔత్సాహికులకు శిక్షణ
- విద్య, వైద్య సంబంధ విషయాల్లో సాయం, ఊరికి వచ్చినప్పుడు సరదా చర్చ
- ప్రస్తుత రాజకీయాల్లో క్రియాశీలకంగా లేని సురవరం సుధాకర్‌రెడ్డి వారసులు
- ఆయన సేవలను ఎక్కువగా ఉపయోగించుకోలేకపోయామంటున్న గ్రామస్థులు

కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యున్నత స్థాయికి ఎదిగిన నడిగడ్డ ముద్దుబిడ్డ సురవరం సుధాకర్‌రెడ్డి నింగికేగారు. ఉన్నత కుటుంబం అయినా తెలంగాణ సాహిత్య అస్తిత్వాన్ని చాటిన సురవరం ప్రతాపరెడ్డి, స్వాతంత్ర్య ఉద్యమంలో భాగమైన తండ్రి వెంకట్రామిరెడ్డి స్ఫూర్తితో సుధాకర్‌రెడ్డి విద్యార్థి దశలోనే ఉద్యమ బాట పట్టారు.. కర్నూలు జిల్లా కేంద్రంలో మొదలైన కమ్యూనిస్టు ఉద్యమ ప్రస్థానం ఉస్మానియా యూనివర్సిటీ మొదలు విద్యార్థి, యువజన, కమ్యూనిస్టు పార్టీ పోరాటాల బలోపేతానికి జాతీయ స్థాయిలో విశేష కృషి చేశారు. దేశ అత్యున్నత చట్టసభలో కూడా పోరుగడ్డ నల్గొండ నుంచి ప్రాతినిధ్యం వహించారు. తన ప్రతిభాపాటవాలు, అనర్గళమైన ఉపన్యాసంతో ఎంతో మంది నాయకులను ఆకట్టుకున్నారు. ఎన్ని ఉద్యమాల్లో తలమునకలైనా సొంత ఊరు కంచుపాడు అభివృద్ధికి తన వంతు కృషి చేసిన సురవరం భౌతికంగా లేకపోయినా ఆయన స్ఫూర్తిదాయక జీవితం అందరికీ అనుసరణీయం అవుతుంది..

మహబూబ్‌నగర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : తాడిత పీడిత ప్రజల తరఫున ఎర్రజెండా పట్టి పోరాటం చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, పాలమూరు బిడ్డ, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి మరణంతో ఆయన స్వగ్రామం జోగుళాంబ గద్వాల జిల్లా కంచుపాడులో విషాదఛాయలు అలుముకున్నాయి. తమ గ్రామం నుంచి జాతీయ స్థాయికి ఎదిగి ఎంతోమంది తరఫున పోరాటం చేసిన యోధుడిని కోల్పోవడంతో గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. పుట్టింది కోడేరు మండలం

(మిగతా 6లో..)

ప్రేమ వివాహం..

సురవరం జీవిత ప్రయాణంలో ప్రతీ అడుగు స్ఫూర్తివంతంగానే పడిందని చెప్ప వచ్చు. ఆయన విద్యార్థి దశ నుంచి పార్టీ కార్యకర్తగా చేసిన మొదటి ప్రయాణంలోనే ఏపీకి చెందిన ఓ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన విజయలక్ష్మితో పరిచయం ఏర్పడింది. ఇద్దరి భావాలు ఒకటి కావడంతో మనసులు కలిశాయి. చాలా నిరాడంబరంగా వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు కపిల్ కూడా కర్ణాటకకు చెందిన ఓ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన యువతినే వివాహం చేసుకోవడం విశేషం.

మా గ్రామానికి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి




సురవరం అంటే కంచుపాడు.. కంచుపాడు అంటే సురవరం అనేలా ఎదిగాడు. ప్రతీ పండుగకు ఊరికి వచ్చేవారు. వచ్చినప్పుడు ఆయన ఇంటికెళ్లి మాట్లాడుకునేవాళ్లం. గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం పరితపించేవారు. గ్రామానికి చేసిన మేలు, దేశానికి, పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం. అలాంటి నాయకుడు లేని లోటు పూడ్చలేనిది.

– పెద్ద రామిరెడ్డి, కంచుపాడు గ్రామం

నల్లమలలో పర్యాటకం కొత్త పుంతలు

- హెలీ టూరిజంతో మహర్దశ
- సోమశిల, అమరగిరి మధ్య ఐలాండ్‌కు మెరుగులు
- వెల్‌నెస్, స్పిరిచువల్ రీట్రీట్ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం



సోమశిల ఏరియల్ వ్యూ



సోమశిల వద్ద కాటేజీలు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నల్లమల ప్రాంతం రాబోయే కాలంలో పర్యాటక రంగంలో గణనీయమైన పురోగతిని సాధించనుంది. రాష్ట్ర ప్రభుత్వం వేసే అడుగులు నల్లమల ప్రాధాన్యతకు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చేవిధంగా ఉన్నాయని ప్రకృతి ప్రేమికులు ప్రశంసిస్తున్నారు. నల్లమలలో విప్లవ ఉద్యమాల ప్రభావం పూర్తిగా తగ్గిపోయాక ప్రభుత్వాలు ఇక్కడ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించాయి. ఈ క్రమంలో కృష్ణానది ఒడ్డున ఉన్న సోమశిల వద్ద అధునాతనమైన కాటేజ్‌ల నిర్మాణం, సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణ సదుపాయాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సోమశిలతో పాటు దాని చుట్టుపక్కల ప్రాంతాలను పర్యాటక శాఖ క్రమంగా అభివృద్ధి చేయడంతో ప్రీ వెడ్డింగ్ షూట్‌లు, బర్త్‌డే పార్టీలకు కూడా సోమశిల కేంద్ర బిందువుగా మారింది.

హెలి టూరిజంతో మహర్దశ

రాష్ట్ర ప్రభుత్వం సోమశిల నుంచి కృష్ణగిరి వరకు హెలిటూరిజం సదుపాయం, కొత్తగా కాటేజ్‌ల నిర్మాణం, వెల్‌నెస్ స్పిరిచువల్ రిట్రీట్ ప్రాజెక్టును కూడా నెలకొల్పనుండడంతో ఈ ప్రాంతానికి విశేష ఆదరణ లభించనుంది. ఇందులో భాగంగా యోగా డెక్, స్విమ్మింగ్‌పూల్, ఇండోర్, అవుట్‌డోర్ ఆటలు, తదితరవి నెలకొల్పనున్నారు.

కొల్లాపూర్, అచ్చంపేట ప్రాంతాలకు పెద్దపీట

కొల్లాపూర్, అచ్చంపేట ప్రాంతాలల్లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందుకు పెద్దపీట వేసింది. పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.68.10 కోట్ల నిధుల్లో ఈగలపెంట అరవైల్‌జోన్ (ఆగమన ప్రాంతానికి)రూ.8.36కోట్లు కేటాయించారు. నల్లమలలో రూ.3.60 కోట్లతో చెంచు మ్యూజియాన్ని నెలకొల్పనున్నారు. సోమశిల నుంచి శ్రీశైలం వరకు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు శ్రీశైలం రిజర్వాయర్‌లో చేపలు వేటను కొనసాగిస్తూ జీవనం పొందుతున్నారు. ఇక్కడ రెండు రాష్ట్రాల సంస్కృతులు భిన్నమై పోయాయి.

బ్రహ్మగిరి నుంచి కృష్ణగిరి వరకు రోప్‌వే..

నల్లమలలో పర్యాటక రంగం విశేష ఆదరణ పొందితే ఈ ప్రాంత యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అందు కోసం బ్రహ్మగిరి (దోమల పెంట) నుంచి కృష్ణగిరి (ఈగలపెంట) వరకు రోప్‌వే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాం. శ్రీశైలం డ్యామ్ సైట్ దగ్గర దాదాపు రూ.6కోట్లతో ఏర్పాటు చేసిన పర్యాటక ప్రాంతం అన్ని వర్గాలను ఆకర్షించనుంది. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వాటర్ రిసార్ట్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది.

– చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే

నడుస్తున్న కారులో మంటలు

– ప్రాణాలతో బయటపడిన వ్యక్తి



కారు బానెట్‌లో వస్తున్న మంటలు

వెల్దండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జల్లా వెల్దండ మండలంలోని కొత్రతండా సమీపంలో హైదరాబాద్ - శ్రీశైలం ప్రధానరహదారిపై నడుస్తున్న కారులో మంటలు చెలరేగాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దండకు చెందిన పేట్ల సుధాకర్ శనివారం తన కారులో ఉదయం కల్వకుర్తికి వెళ్తుండగా కొత్ర చౌరస్తా సమీపంలో వాహనం ఇంజన్‌నుంచి మంటలు వచ్చాయి. దీంతో సుధాకర్ కారు ఆపి బయటకు వచ్చేందుకు ప్రయత్నించగా డోర్ తెరుచుకోలేదు. పక్కనే సిమెంటు ఇటుకల తయారీ చేసే కార్మికులు ప్రమాదాన్ని గుర్తించి గడ్డపారతో అద్దాలు పగులగొట్టి సుధాకర్‌ను బయటకు తీశారు. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో సుదాకర్‌కు ఎటువంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

సామాన్యులకు ఆర్‌టీఐ చట్టం వజ్రాయుధం



విలేకరుల సమావేశంలో పాల్గొన్న సమాచార కమిషనర్లు

వనపర్తిటౌన్, ఆగస్టు23 (ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టం సామాన్యులకు వజ్రాయుధం లాంటిదని రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం వనపర్తి కలెక్టరేట్‌లో పీఐవోలు, ఏపీఐవోలకు సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బొరెడ్డి అయోధ్యరెడ్డి, మైష్ణవి మెర్ల పాల్గొన్నారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండేళ్లకు పైగా సమాచార కమిషన్‌కు కమినర్లను నియమించకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 18,000 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, జిల్లాల పర్యటనతో ఇప్పటికి 3,500 దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. రికార్డుల మెయింటెనెస్, సిటిజన్ చార్టులు, పీఏవోల పేర్లు, ఫోన్ నెంబర్లు నోటీస్ బోర్డులపై పెట్టకపోవడంతో చట్టం గాడితప్పిందన్నారు. ఆర్టీఐ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. 130 దేశాల్లో అమలవుతున్న సమాచార హక్కు చట్టం మన దేశంలో 8వ స్థానంలో ఉందని, చట్టాన్ని అధికార యంత్రాంగం పూర్తిగా అర్థం చేసుకుని నిర్దిష్టంగా అమలు చేస్తూ దేశంలోనే ఆర్టీఐ దరఖాస్తులను పరిష్కరించడంలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపాలన్నారు. వైట్‌కార్డు దారుడికి పెన్‌డ్రైవ్, ఈమెయిల్ ద్వారా సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. అంతకు ముందు కమిషనర్లకు పోలీసులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. అదనపు కలెక్టర్లు కీమ్యానాయక్, యాదయ్యలు పూలబొకేతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీరంగాపురం పట్టణంలోని రంగనాయకస్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

నేడు అమ్రాబాద్‌కు మంత్రి సీతక్క



అమ్రాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదివారం ఉదయం 11 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శనివారం ఒక ప్రకటలో తెలిపారు. అమ్రాబాద్ మండలంలోని జంగంరెడ్డిపల్లి, కల్ములోనిపల్లి, మాధవానిపల్లి, మొలక మామిడి, తుర్కపల్లి గ్రామాలలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు మంత్రి సీతక్క భూమి పూజ చేయనున్నారని ఎమ్మెల్యే వెల్లడించారు.

వ్యక్తి దారుణ హత్య

- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ వెంకటేశ్వరరావు

7



సిర్సవాడ వద్ద దుందుభీ నదిలోకి ఎవరూ వెళ్లకుండా తాడూరు పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు

దుందుభీ దాటేందుకు అవస్థలు

- బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు
- పంటలు దెబ్బతింటున్నాయని రైతుల ఆందోళన

తాడూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : దుందుభీ నది 14 రోజులుగా ప్రవాహం కొనసాగుతోంది. కాజ్‌వే పూర్తిగా దెబ్బతిని నడవరాని పరిస్థితి నెలకొంది. అన్నదాతలు దుందుభీ అవతలి భాగంలో పత్తి, వరి పంటలు సాగు చేశారు. నది ప్రవహిస్తుండటంతో అవతలికి వెళ్లలేని పరిస్థితి. ప్రస్తుతం ప్రవాహం కొంత తగ్గినా కాజ్‌వే దెబ్బతినడంతో తాడూరు, ఊర్కొండ మండలాలకు సంబంధించిన పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నా రైతులు ఇబ్బంది అవుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నది ప్రవాహం తగ్గినప్పుడు తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రైతులు... అధైర్య పడొద్దు

– ఆగ్రోసేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ బదావత్ సంతోష్



ఉప్పునుంతలలో గ్రో రైతు సేవా కేంద్రాని పరిశీలిస్తున్న కలెక్టర్

ఉప్పునుంతల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : అవసరమైన మేరకు జిల్లాలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుతలలోని ఆగ్రో రైతుసేవా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులను రైతులకు అవసరమైన మేరకు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు యూరియా తీసుకున్న రైతుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేశారా లేదా అని రిక్డాలను, గోదాంలో ఉన్న స్టాక్‌ను ఆయన పరిశీలించారు. సరిపడా యూరియా ఉన్నప్పటికీ కొరత సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించేలా వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డీలర్ జంగయ్య, రైతులు ఉన్నారు.

ఆసుపత్రులపై ప్రజలకు విశ్వాసం పెంచాలి

ప్రభుత్వం ఆసుపత్రులపై ప్రజలకు విశ్వాసం పెంచే విధంగా వైద్య సేవలు అందించాలని కలెకర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం ఉప్పునుంతలలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, ఔషధనిల్వలు, వార్డుల పరిశుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో బీపీ, షుగర్ వ్యాధిగ్రస్థులకు కావాల్సిన మందులు సమృద్ధిగా ఉన్నాయని ఆయన అడిగి తెలుకున్నారు. అంతకు ముందు కలెక్టర్ బీపీని చెక్ చేయించుకున్నారు.

ఎకరువు..!

- ఉమ్మడి జిల్లాలో రైతులకు యూరియా కష్టాలు
- క్యూలైన్‌లో పడిగాపులతో ఇబ్బందులు
- గంటల తరబడి వేచి ఉన్నా దక్కని యూరియా



అలంపూర్ పీఏసీఎస్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

6



కర్ణాటకకు తరలిస్తున్న ఎరువులను బల్గెర చెక్‌పోస్టు వద్ద పట్టుకున్న అధికారులు

కర్ణాటకకు తరలుతున్న యూరియా పట్టివేత

- 76 బ్యాగుల యూరియా స్వాధీనం చేసుకున్న అధికారులు

ఊరికి సాయమై.. విజ్ఞాన కేంద్రమై..

(5వ పేజీ తరువాయి..)

కొండ్రావుపల్లి. విద్యాభ్యాసం, పెరిగింది, ఉద్యమాలు మొదలుపెట్టింది, జాతీయ రాజకీయాలవైపు పరుగులు పెట్టింది కర్నూలు నుంచి. అయినా తనకు సొంత గ్రామం కంచుపాడుతో విడదీయరాని బంధం ఉన్నది. అక్కడే తన పూర్వీకులు సురవరం ప్రతాపరెడ్డి, తన తండ్రి వెంకట్రామిరెడ్డి సంబంధీకులు అందరూ ఉండటంతో ప్రతీ సంక్రాంతికి ఊరికి వచ్చి వెళ్లేవారు. వచ్చిన సమయాల్లో తనను కలవడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో సరదాగా చర్చలు జరిగేవి. ఇదే సందర్భంలో ఊరిలో కూడా ఏమైనా సమస్యలు ఉంటే గ్రామస్థులతో చర్చించేవారు. తను ఎంపీగా ఉన్నప్పుడు తన నిధులు, తన సహచరుల నిధులు అందించేందుకు ప్రయత్నించేవారు. అయితే అంత గొప్ప వ్యక్తి సేవలను తాము సరిగా ఉపయోగించుకోలేకపోయామని ప్రస్తుతం ఆ ఊరి ప్రజలు తమ బాధను వెల్లడిస్తున్నారు. ఆయన జాతీయ రాజకీయాల్లో ఉండిపోవడం, ఎక్కువగా కలిసే అవకాశం దొరకలేదని, అందరూ కలిసికట్టుగా ఉండి ఆయన సేవలను వినియోగించుకుంటే ఇంకా ఎక్కువ అభివృద్ధి జరిగేదని అభిప్రాయపడుతున్నారు. అయితే తెలిసిన సాయం కంటే తెలియని సాయం చేయడంలో సురవరం సుధాకర్‌రెడ్డి ముందుండేవారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. తమకు అవసరమైన సేవలను ఆయన ద్వారా పొందినవారు అనేక మంది ఉన్నారని, కానీ ఏ రోజూ దాన్ని ప్రస్తుత రాజకీయ నాయకుల్లా చెప్పుకోలేదని అంటున్నారు.



కంచుపాడులో ఏర్పాటు చేసిన విజ్ఞాన కేంద్రం..



కంచుపాడు గ్రామంలో సురవరం నివాసం

విజ్ఞాన కేంద్రం ఏర్పాటు...

సురవరం ఉన్న ఊరుకు ఏదైనా చేయాలనే ఉద్దేశంతో తను ఎంపీగా ఉన్న సమయంలో రూ. 50 లక్షలకు పైగా నిధులు వెచ్చించి కంచుపాడులో తన తండ్రి, స్వతంత్ర్య సమరయోధుడు వెంకట్రామిరెడ్డి పేరు మీద విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేశారు. ఇందులో ప్రభుత్వం నుంచి రూ. 24 లక్షలు మంజూరు కాగా కేవీపీ రాంచంద్రరావు, గుండా మల్లేష్, తన ఎంపీ ల్యాడ్స్, ఎంపీపీ నిధులు అన్నీ కలిపి ఏర్పాటు చేయగా సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ ప్రొగ్రెస్ (సీడీఎస్‌పీ)కు అనుబంధంగా నడిపారు. ఇందులో వందలాదిమంది గ్రామీణ యువతీ, గృహిణులకు కుట్లు, అల్లికలు, కంప్యూటర్, కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చారు. గ్రామంలో గతంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను కూడా ప్రారంభించారు. గ్రామంలో వాటర్ ట్యాంకుకు సొంత స్థలం ఇచ్చి తన నిధులతో నిర్మించారు. ప్రస్తుతం విజ్ఞాన కేంద్రం వద్ద ఒక కళ్యాణ మండపంతో పాటు ఔత్సాహికులకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి కుమారుడు కపిల్ ఈ బాధ్యతలను చూసుకుంటున్నారు. అయితే విజ్ఞాన కేంద్రం నిర్మించడానికి చాలా కాలం పట్టింది.

క్రియాశీలకంగా లేని వారసులు...

సురవరం ప్రతాపరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో దిగిన మొదటి వ్యక్తి. అప్పటికే సుధాకర్‌రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి స్వతంత్ర్య ఉద్యమంలో పాల్గొనగా ఈ ఇద్దరి స్ఫూర్తితో సుధాకర్‌రెడ్డి పోరాటబాటను ఎంచుకున్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి ప్రారంభించి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. ప్రస్తుతం ఆయన కన్ను మూయడంతో సురవరం కుటుంబంలో రాజకీయ ప్రస్థానం ఆగిపోయిందని చెప్పవచ్చు. పెద్దకుమారుడు కపిల్ విదేశాల్లో ఉండగా చిన్నకుమారుడు నిఖిల్ సీపీఐలో ఉన్నప్పటికీ అంత క్రియాశీలకంగా లేరు. సురవరం ప్రతాపరెడ్డి మనవడు సురవరం లోకేశ్వర్‌రెడ్డి సర్పంచుగా పనిచేశారు. సర్పంచుల ఫోరం నాయకులుగా కూడా ఉన్నారు. అయితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో మాత్రం క్రియాశీలకపాత్ర సుధాకర్‌రెడ్డితో ముగిసిందని అంటున్నారు.

ప్రేమ వివాహం...

సురవరం జీవిత ప్రయాణంలో ప్రతీ అడుగు స్ఫూర్తివంతంగానే పడిందని చెప్పవచ్చు. ఆయన విద్యార్థి దశ నుంచి పార్టీ కార్యకర్తగా చేసిన మొదటి ప్రయాణంలోనే ఏపీకి చెందిన ఓ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన విజయలక్ష్మితో పరిచయం ఏర్పడింది. ఇద్దరి భావాలు ఒకటి కావడంతో మనసులు కలిశాయి. చాలా నిరాడంబరంగా వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు కపిల్ కూడా కర్ణాటకకు చెందిన ఓ బ్రహ్మణ కుటుంబంలో జన్మించిన యువతినే వివాహం చేసుకోవడం విశేషం.

విద్య, వైద్య విషయాల్లో సాయం...

కేవలం ప్రభుత్వం తరఫున వచ్చే నిధులతో పనులు చేయించడమే కాకుండా తన సాయం కోరి వచ్చిన వారికి ఎక్కువగా విద్య, వైద్య సంబంధ విషయాల్లో సాయం చేసేవారని ఆ గ్రామస్థులు చెబుతున్నారు. "నాకు గ్యాస్ట్రో సమస్యతో ఇబ్బంది పడేవాడిని, సురవరం సుధాకర్‌రెడ్డిని సంప్రదిస్తే నేరుగా ఏషియన్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఇనిస్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రావుతో మాట్లాడి రూ. 10 లక్షల విలువైన చికిత్స చేయించారు" అని అంటున్నారు ఆ గ్రామ తాజా మాజీ సర్పంచు శేషన్‌గౌడ్. ఇదే కాకుండా కంచుపాడులో గతంలో ఐదో తరగతి వరకు పాఠశాల ఉంటే అదనపు గదులను నిర్మించి దాన్ని ఏడో తరగతి వరకు పెంచారని చెబుతున్నారు. తనతో అయ్యే పనిని నిర్మోహమాటంగా చేసేవారని, అధికారులతో మాట్లాడేవారని, సమస్యలు పరిష్కరించేవారని చెబుతున్నారు.

కరోనాలో సహాయం

కరోన సమయంలో గ్రామ ప్రజలకు అండగా ఉన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఐసోలేషన్ కిట్లు పంపిణీ చేశారు. అలాగే ప్రతి ఇంటికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ప్రతి ఏటా గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయాలన్న ఉద్దేశంతో గ్రామంలో ప్రతీ సంక్రాంతి పండుగకు మండల స్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. జోగుళాంబ రైల్వే హాల్ట్ ఏర్పాటులో ఆయన ముఖ్యభూమిక పోషించారు. అప్పటి ఎంపీ విఠల్‌రావుతో కలిసి రైల్వే మంత్రిత్వశాఖతో ఉండవల్లి రైతు సంఘాల నాయకుల సమక్షంలో పలుమార్లు ఢిల్లీకి వెళ్లారు. పలుమార్లు లేఖలు రాసి హాల్ట్ మంజురు కావడంలో ముఖ్యపాత్ర పోషించారని ఉండవల్లి రైతుసంఘం తెలిపింది.

మేమూ ఆయన బాటలో నడిచాం



సుధాకర్‌రెడ్డి నా కంటే రెండేళ్ల సీనియర్. కాలేజీ సమయంలో ఆయనతో స్నేహం ఏర్పడింది. ఆయన మాట, ఉపన్యాసం భవిష్యత్ తరాలను ఉద్దేశించి ఉండేది. ఉస్మానియా కాలేజీ నుంచే ఆయన రాష్ట్ర రాజకీయాల్లో తనదైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఆయనెప్పుడు కింది స్థాయి వర్గాల గురించి ఆలోచించేవాడు. మేమూ ఆయన బాటలో నడిచాం. ఆయన లేని లోటు మాకెంతో బాధకరం.

- చంద్రశేఖర్ కల్కూర, కర్నూలు పట్టణం

మాకెంతో గర్వకారణం



సురవరం సుధాకర్‌రెడ్డి ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేశారు. అలాంటి వ్యక్తి మా గ్రామానికి చెందినవాడు కావడం మాకెంతో గర్వకారణం. కమ్యూనిజం భావాలు ఉన్నవారు బడుగు బలహీనుల కోసం పోరాడుతారని నిరూపించారు. ఇక్కడ పుట్టిన ఆయన దేశవ్యాప్త రాజకీయాలలో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్నారు.

- శేషన్‌గౌడు, కంచుపాడు మాజీ సర్పంచు

మా కుటుంబానికి మార్గదర్శి



మా చినాన్న సుధాకర్‌రెడ్డి మా కుటుంబానికంత మార్గదర్శి అయ్యారు. మా తాత గారు సురవరం ప్రతాపరెడ్డి అడుగుజాడల్లో నడిచి, దేశరాజకీయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. సమాజ హితంకోసం పాటు పడేవారు. కంచుపాడు గ్రామానికి వస్తే మేమంతా వెళ్లేవాళ్లం. స్థానిక ప్రజా సమస్యలపై అరా తీసేవారు. వాటి పరిష్కరం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడేవారు.

- సురవరం లోకేశ్వరరెడ్డి, ఇటిక్యాలపాడు మాజీ సర్పంచు

విద్యార్థి ఉద్యమానికి స్ఫూర్తి



మాలాంటి నాయకులకే కాదు విద్యార్థి ఉద్యమాలకు సైతం ఆయనే స్ఫూర్తి. పార్టీ బాధ్యతల్లోకి వచ్చిన తర్వాత దాని నిర్మాణం కోసం ఆయన ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. రాయలసీమలోని ఫ్యాక్షన్ గ్రామాలలో పార్టీని కాపాడుతూనే, భూ పోరాటాలు చేశారు. ప్రజా సమస్యలపై గళమెత్తిన ఆయనే మాకు మార్గదర్శి. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కార్యకర్తలకు అండగా ఉన్నారు.

- కె.రామాంజనేయులు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కర్నూలు

అలంపూర్ ప్రజల దురదృష్టం



సుధాకర్‌రెడ్డి రాజకీయ జీవితాన్ని నా చిన్నప్పటి చూస్తున్న. ఆయన పోరాటం మాలాంటి రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకం. తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారు. ఎంపీగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. విలువలతో కూడిన రాజకీయం చేసి, అందరి మన్ననలు అందుకున్న మహామేధావి. ఆయనను కోల్పోవడం అలంపూరు ప్రజల దురదృష్టం. దేశ రాజకీయాలకు తీరని లోటు.

- చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ

కర్ణాటకకు తరలుతున్న యూరియా పట్టివేత

- బొలెరో వాహనంలో 76 బ్యాగుల యూరియా
- స్వాధీనం చేసుకున్న వ్యవసాయ శాఖ అధికారులు



బల్గెర చెక్ పోస్టుదగ్గర పట్టుబడ్డ కర్ణాటకకు తరలుతున్న యూరియాతో పాటు కాంప్లెక్స్ ఎరువులు

గట్టు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకకు తరలుతున్న తెలంగాణకు చెందిన యూరియాను గట్టు మండలం బల్గెర చెక్‌పోస్టు దగ్గర వాహనాల తనిఖీలో భాగంగా యూరియాతో వెళ్తున్న బొలెరో వాహనాన్ని చెక్‌పోస్టు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ సరిహద్దులో గల బల్గెరలో మార్కెట్ యార్డు చెక్‌పోస్టు దగ్గర తనిఖీలు నిర్వహిస్తుండగా కర్ణాటకకు చెందిన బొలెరో వాహనం ఒకటి వెళ్తుండగా డ్యూటీలో ఉన్న గద్వాల మార్కెట్ కమిటీ ఉద్యోగి దశరథరామిరెడ్డి ఆపి తనిఖీ చేశారు. అందులో తెలంగాణకు చెందిన యూరియా కన్పించింది. అనుమానం వచ్చి పక్కకు పెట్టి యూరియాకు సంబంధించిన వివరాలు అడిగారు. కర్ణాటకవాసులు పొంతనలేని సమాధా నంతో పాటు యూరియాకు సంబంధించిన బిల్లులు చూపలేదు. తెల్లపెపర్‌ను చూపించారు. దీంతో స్వాధీనం చేసుకుని, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అధికారులు చెక్‌పోస్టు కు చేరుకుని వాహనాన్ని గట్టు పోలీసులకు అప్పగించారు. పట్టుకున్న యూరియాను గట్టులో భద్రపరిచారు. దాని విలువ రూ.72 వేలుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

బినామీ రైతుల పేర్లతో మల్దకల్ నుంచి తరలింపు

బల్గెర చెక్‌పోస్టు దగ్గర పట్టుకున్న యూరియా మల్దకల్ మండల కేంద్రంలోని ఒక ఫర్టిలైజర్ షాపు నుంచి కర్ణాటకకు తరలిస్తున్నట్లు పట్టుపడ్డ వాహనంలోని రైతులు అధికారులకు వెల్లడించారు. ఇట్టి యూరియాకు ఎలాంటి బిల్లులు గాని, రైతుల పేర్లు గాని లేవు.

ఎ(క)రువు..!

- ఉమ్మడి జిల్లాలో రైతులకు యూరియా కష్టాలు
- క్యూలైన్‌లో పడిగాపులతో ఇబ్బందులు
- గంటల తరబడి వేచి ఉన్నా దక్కని యూరియా

భూత్పూర్/ హన్వాడ/ అలంపూర్/ గద్వాల/ రాజోలి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఎరువుల కోసం రైతులు ఏకరువు పెడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం బారులుతీరుతూ అవస్థలు ఎదుర్కొంటున్నారు. అయినా అరకొరగానే దొరుకుతుండటంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని అన్నీ గ్రామాలకు రైతులు సాగు చేసిన పంటల లెక్కల ప్రకారం 1300 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవుతుందని అధికారులు లెక్కలు చెబుతుండగా, ఇప్పటి వరకు 690 మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారు. కొద్ది సేపు రైతులు ఆం దోళనలు చేపట్టారు. హన్వాడ ప్రాథమిక వ్యవసాయ రైతు సేవ సంఘం గోదాంకు యూరియా కోసం రైతులు ఎగబడ్డారు. శనివారం 300 బస్తాల యూరియా వచ్చింది. ఉదయం 7 గంటలకే పెద్ద సంఖ్యలో రైతులు క్యూ కట్టారు. గంటల్లోనే యూరియా అయిపోవడం తో సగం మంది రైతులు వెనుదిరిగి రాస్తారోకో చేశారు. కాగా, రైతులకు యూరియాను అందించడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభు త్వం విఫలమైం దని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.

- అలంపూర్‌లోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం వద్ద యూరియా కోసం శనివారం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరియా కొరత కారణంగా మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఒక్క యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారు. ఒక బస్తా యూరియా తమ పంటలకు సరిపోదని, ఇదే పరిస్థితి కొనసాగితే పంట దిగుబడి తగ్గి భారీగా నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- గద్వాల పీఏసీఎస్‌కు శనివారం 750 బస్తాల యూరియా వచ్చింది. ఇది తెలిసి పెద్ద ఎత్తున రైతులు కార్యాలయం దగ్గరకు వచ్చారు. క్యూలైన్‌లో నిలబడలేక వృద్ధులు కింద కూర్చున్నారు. ఒకానొక సందర్భంలో తోపులాట జరిగింది. పోలీసులు రంగప్రవేశం చేసి తిరిగి క్యూలైన్‌లను ఏర్పాటు చేయించారు. 272మందికి 750 బస్తాల యూరియా ను పంపిణీ చేశారు.
- అయిజ సింగిల్‌విండో ముందు రైతులు బారులుతీరారు. యూరియా కావాలంటూ క్యూ కట్టారు. గత 2 రోజులుగా యూరియా అందుబాటులో లేకుండా పోయింది. దీనితో రైతులు యూరియా కోసం ఎదురుచూస్తుండిపోయారు. శనివారం లారీలో యూరియా రావటంతో ఇది గమనించిన రైతులు క్యూ కట్టారు. సరిపడ యూరియా అందుబాటులో లేని కారణంగా ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు తెలిపారు. శనివారం అయిజ సింగిల్‌విండోకు 1200 బస్తాల యూరియా వచ్చినట్లు అధ్యక్షులు పోతుల మదుసూదన్‌రెడ్డి, మండల వ్యవసాయధికారి జనార్దన్‌లు తెలిపారు.



హన్వాడలో యూరియా కోసం లైన్‌ల్లో ఉన్న రైతులు



భూత్పూర్ సింగిల్ విండో కార్యాలయం వద్ద యూరియా కోసం గుమిగూడిన రైతులు

సాంకేతిక సమస్యతో..

యూరియా పంపిణీ చేయడంలో ఉపయోగించే వేలిముద్రకు సంబంధించిన సర్వర్‌లో సాంకేతిక సమస్యలు రావడంతో రాజోలి మండలంలో యూరియా పంపిణీ నిలిచిపోయింది. శనివారం రాజోలిలోని రైతు ఆగ్రోస్ కేంద్రం- 2, మండలంలోని మాన్‌దొడ్డి గ్రామంలోని రైతు ఆగ్రోస్ కేంద్రంలో రైతులకు వేలిముద్రలు తీసుకుని యూరియా పంపిణీ చేస్తున్నారు. అయితే సర్వర్ పని చేయకపోవడం వల్ల పంపిణీ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ఏవో సురేఖ, ఏఈవో బిందుతో కలిసి రాజోలిలోని రైతు ఆగ్రోస్ కేంద్రం -2 దుకాణానికి చేరుకుని పోలీసుల బందోబస్తుతో రైతులకు టోకెన్లు పంపిణీ చేశారు. ఆదివారం సర్వర్ సమస్య పరిష్కారం అయితే టోకెన్ తీసుకున్న రైతులకు యూరియా అందిస్తామని, మాన్‌దొడ్డి, రాజోలి కలిపి మొత్తం 400 మందికి టోకెన్లు ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

కొల్లాపూర్‌తో ప్రత్యేక అనుబంధం

- రెండుసార్లు కొల్లాపూర్ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి



కొండ్రావుపల్లిలో సురవరం సుధాకర్‌రెడ్డికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ప్రజలు, బంధువులు

కొల్లాపూర్/కోడేరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : పేరుకే అగ్రకులం కానీ నిజ జీవితంలో పోరాటమే ఆయన ఎంచుకున్న మార్గం. విద్యార్థి దశ నుంచే ప్రశ్నించడం నేర్చుకున్న ఆయన ఏకంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని ఎంపీగా పార్లమెంట్‌లో గొంతెత్తి నినదించిన దీశాలి. శ్రమ జీవులకు ఉపాధి హామీ చట్టం ద్వారా వంద రోజుల పని కల్పించేందుకు పోరాడిన ఎర్ర జెండా నా యకుడు సురవరం సుధాకర్‌రెడ్డి. ఆయన అకాల మరణం కొల్లాపూర్‌తో పాటు యావత్ కమ్యూనిస్టులకు తీరని లోటు మిగిల్చింది. 1942 సంవత్సరంలో మార్చి 21వ తేదీన కొల్లాపూర్ నియోజకవర్గం కోడేరు మండలం కొండ్రావుపల్లి గ్రామంలో వెంకటరామిరెడ్డి, ఈ శ్వరమ్మ దంపతులకు జన్మించిన సురవరం సుధాకర్‌రెడ్డి విద్యార్థి దశ నుంచే సమస్యలపై ప్రశ్నించడం మొదలు పెట్టారు. అనంతరం కమ్యూనిస్టుగా పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించారు.

పుట్టిన ఊరిలో విషాదఛాయలు

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అకాల మరణంతో ఆయన పుట్టిన గ్రామం కొండ్రావుపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల పరిధిలోని కొండ్రావుపల్లి గ్రామంలో ఆయన అ మ్మమ్మ గారి ఇంట్లో 1942, మార్చి 25 జన్మించారని కుటుంబ సభ్యుడు వద్ది రాంభూపాల్ రెడ్డి తెలిపారు. వద్ది రాంరెడ్డి గంగమ్మ దంపతులకు ఆరుగురు కుమారులు, ముగ్గురు కూతుళ్లు కాగా సుధాకర్‌రెడ్డి తల్లి ఈశ్వరమ్మ పెద్ద కూతురని వివరించారు. కొల్లాపూర్ నియో జకవర్గంతో అవినాభావ సంబంధం ఉంది. ఆయన అమ్మమ్మ ఇంట్లో చిన్న నాడు పెరిగిన జ్ఞాపకాలు వారి తోటి వారు గుర్తు చేసుకున్నారు. కాగా, గ్రామంలో శ్రద్ధాంజలి ఘటిస్తూ గ్రామ ప్రజలు, బంధువులు ఘనంగా నివాళ లర్పించారు.

మంత్రి జూపల్లి సంతాపం..

నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు శ్ర మ జీవుల హక్కుల కోసం పోరాడిన సు రవరం సుధాకర్‌రెడ్డి మృతి తీవ్ర దిగ్భ్రాం తికి గురి చేసిందని రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఆయన మృతి కేవలం క మ్యూనిస్టులకే కాదు యావత్ ప్రజానీకానికి తీరని లోటు మిగిల్చిందన్నారు. సు రవరం మృతి పట్ల సంతాపం ప్రకటించారు. తమ అగ్ర నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి మృతి నాగర్‌కర్నూల్ జిల్లా కమ్యూనిస్టులకు తీరని లోటు మిగిల్చిందని జిల్లా కార్యదర్శి ఫయాజ్ పేర్కొన్నారు.

పత్తిపంటకు అంతర కృషి చేయాలి



సిరసనగండ్లలో పత్తిపంటను పరిశీలిస్తున్న ఏఈవో వంశీ

చారకొండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పంట వేరు వ్యవస్థ చుట్టూ అధికంగా నీరు చేరి మొక్కల వేర్లకు ఏమాత్రం అక్సిజన్ అందక ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయని రైతులు వెంటనే పత్తిపంటకు అంతర కృషి చేయాలని ఏఈవో వంశీ అన్నారు. శనివారం మండలంలోని సిరసనగండ్లలో రైతులు వేసిన పత్తి పంటను ఆయన పరిశీంచారు. ప్రస్తుతం పత్తిపంటకు తామర పురుగులు పేనుబంక, తెల్ల/పచ్చ దోమల ఉధృతి ఎక్కువగా ఉండడం గమనించినట్లు అన్నారు. ఫిప్రోనిల్, ఏసీఫేట్/ ఇమ్మిడక్లోప్రిడ్ కాంబినేషన్‌లో ఉన్న మందును నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా పత్తి పంటలో పూత రాలకుండా ఫార్ములా- 4/ ఫార్ములా-6 మందును నిటీలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు.

యూరియాపై పొలిటికల్ వార్

- మూడ్రోజులుగా పడిగాపులు: మాజీమంత్రి వి శ్రీనివాస్‌గౌడ్
- రిక్షావాల సొమ్మసిల్లితే రైతుగా చిత్రీకరించే ప్రయత్నం: కాంగ్రెస్ నాయకుల కౌంటర్



ఓబ్లాయిపల్లిలో యూరియా పంపిణీ కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): పాలమూరులో యూరియా కోసం రైతులు కొద్ది రోజులుగా బారులు తీరుతున్నారు. ఏ మండలంలో చూసినా వస్తున్న స్టాక్ కన్నా రైతుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో రోజుల తరబడి కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. యూరియా ఇబ్బందుల నేపథ్యంలో అధికార విపక్షాల మధ్య మాటల యుద్ధానికి తెర తీస్తోంది. పాలమూరులో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపైనా ఒకరు విమర్శలు చేసుకుంటూ పొలిటికల్ వార్‌కు దిగడం చర్చనీయాంశంగా మారింది.

యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు: మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

యూరియా కోసం రైతులు మూడు రోజులుగా కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నారని, ఎక్కడ చూసిన రోడ్డెక్కుతున్నారని మాజీమంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కానీ మంత్రులు మాత్రం బీఆర్ఎస్ నాయకులే ఇదంతా చేయిస్తున్నారని మాట్లాడటం దుర్మార్గమని విమర్శించారు. మహబూబ్‌నగర్‌లోని పాత బస్టాండ్ యూరియా పంపిణీ కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి, రైతులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేసిన పాపానికి రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో వరి పండించే రాష్ట్రాలలో తెలంగాణను నెంబర్‌వన్ చేశారని, పండిన పంటకు మద్దతు ధర ఇప్పించి కొనుగోలు చేస్తే కాంగ్రెస్ వచ్చాక రైతుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. రామగుండం వద్ద యూరియా తయారీ కేంద్రం పాడైతే మరమ్మతులు చేయించడం లేదని, ఇప్పుడు మళ్లీ యూరియా ఉత్పత్తి చేయాలంటే వారంరోజులు పడుతుందని చెబుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం యూరియా ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

ఓ వ్యక్తి మూర్ఛతో పడిపోతే అంబులెన్స్‌కు ఫోన్ చేస్తే అరగంట తరువాత వచ్చిందన్నా రు. తాము గిఫ్ట్ ఏ స్మైల్ కింద సొంతంగా అంబులెన్స్‌లు ఇస్తే వాటిపై తమ ఫొటోలు తొలగించి వారి ఫొటోలు వేసుకున్నారని, ఫొటోలు వేసుకున్నా సర్వీస్ అయినా బా గుండాలని కదా అని నిలదీశారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

యూరియా పేరుతో రాజకీయడ్రామా: కాంగ్రెస్

యూరియా పేరుతో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాజకీయ డ్రామా ఆడుతున్నారని కాంగ్రెస్ నాయకులు మారెపల్లి సురేందర్‌రెడ్డి, ఆనంద్‌కుమార్‌గౌడ్, మల్లు నర్సింహారెడ్డి, సిరాజ్‌ఖాద్రి విమర్శించారు. శనివారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. నవాబ్‌పేట మండలం కాకర్లపాడ్‌కు చెందిన అంజనేయులు సొమ్మసిల్లితే ఆయనను యూరియా కోసం వచ్చిన రైతుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. యూరియా అంశం కేంద్రం పరిధిలో ఉంటుందన్నారు. రామగుండం వద్ద యూరియా ఉత్పత్తి కేంద్రం ఉన్నా అది పూర్తిగా కేంద్రం ఆధీనంలో ఉంటుందన్న విషయం మంత్రిగా పని చేసిన వ్యక్తికి తెలియదా అని ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం ఉదయం లేచిన దగ్గర నుంచి ఏం తప్పులు దొరుకుతా?, దాన్ని ఎలా రాజకీయం చేయాలా? ఆలోచనే తప్పామరో ధ్యాస లేదన్నారు. ఆయనను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పదేళ్ల ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన వ్యక్తి ఇప్పుడు ప్రజాపాలనలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక ఓడిపోయిన కొద్ది రోజుల నుంచే విమర్శలు చేయడం ప్రారంభించారని దుయ్యబట్టారు. రైతుల పేరుతో డ్రామాలు చేస్తే ప్రజలు హర్షించరని వారు అన్నారు.

క్రైం కార్నర్

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

కోడేరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రానికి చెందిన ఆది బాలరాజు (40) గడ్డి మందు తాగి జిల్లా కేంద్రంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్‌ఐ జగదీశ్వర్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలరాజుకు వనపర్తి జిల్లాకు చెందిన మాధురితో వివాహం జరిగింది. భార్యాభర్తలిద్దరు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో జీవిస్తున్నారు. ఈ క్రమంలో గత సంవత్సరంలో మాధురి మృతి చెందింది. ఆమె బంధువులు ఇతనిపై కేసు నమోదు చేయగా ఇతను జైలుకు వెళ్లి ఈ మధ్యనే విడుదలై వచ్చారని తెలిపారు. ఇతడికి ఆర్థిక ఇబ్బందులు, భార్య లేకపోవడంతో మనస్తాపానికి గురై శుక్రవారం భార్య సమాధి దగ్గర గడ్డి మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉండగా, చుట్టుపక్కల వారు గమనించి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారని తెలిపారు. ఇతని అన్న ఆది చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

కల్యాణలక్ష్మి సహాయం ఇప్పిస్తానని మోసం

» వ్యక్తిపై కేసు నమోదు

బిజినేపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): బిజినేపల్లి మండలంలోని మంగనూర్ గ్రామానికి చెందిన జోగు భీమయ్య అదే గ్రామానికి చెందిన గుడ్ల చిట్టిమ్మతో కల్యాణలక్ష్మి సహాయం ఇప్పిస్తానని నమ్మబలికి రూ.50 వేల వరకు తీ సుకొని మోసం చేసినందుకు శనివారం ఛీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.శ్రీనివాస్ తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు.. తన ఇద్దరు కు మారులకు వివాహం తర్వాత వెంటనే కళ్యాణలక్ష్మి నగదును అధికారులతో మాట్లాడి ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఒకసారి రూ.30 వేలు, మరోసారి రూ.పదివేలు, ఇంకోసారి తమ కోడలి తల్లి వద్ద రూ.ఏడు వేలు తీసుకొని మోసం చేసినట్లు వాపోయింది. తనతో పాటు గ్రామంలో మరో ఇద్దరిని కూడా ఇదే తరహాలో మోసం చేసి వేల రూపాయలు దోచుకున్నాడని పేర్కొంది. మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకున్న భీమయ్యపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితురాలు గుడ్ల చిట్టెమ్మ కోరారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

» హైటెన్షన్ విద్యుత్ వైర్లకు తగిలిన గణేష్ విగ్రహం
» భయంతో కిందకు దూకిన యువకులు
» బిజినేపల్లి సమీపంలో ఘటన

బిజినేపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్ నగర్ నుంచి నాగర్‌కర్నూల్‌కు ట్రాక్టర్ ట్రాలీలో తరలిస్తున్న భారీ గణనాథుడి విగ్రహం శనివారం బిజినేపల్లి సమీపంలో హైటెన్షన్ విద్యుత్ లైన్ వైర్లకు తాకింది. విద్యుత్ షాక్ కొడుతుందన్న భయంతో వాహనంపైన ఉన్న యువకులు కిందకు దుంకేసినట్లు స్థానికులు తెలిపారు. భారీ గణనాథులను తరలించేటప్పుడు విద్యుత్ వైర్లు, చెట్లు వంటి వాటిని ముందస్తుగా పరిశీలించుకొని అప్రమత్తంగా లేకపోతే పెను ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరుగుతుందని... ఈ ఘటనను చూసిన స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. గణనాథుడి విగ్రహాన్ని నాగర్‌కర్నూల్ పట్టణంలోని వినోభా కాలనీ యువకులు తీసుకెళ్తున్నట్లు తెలిసింది.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నాగర్‌కర్నూల్ క్రైం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ కడుపుల మనెమ్మ(31)మృతి చెందినట్లు ఎస్‌ఐ గోవర్ధన్ శనివారం తెలిపారు. వివరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడకు చెందిన మనెమ్మకు తాడూరు మండలంలోని చెర్లతిర్మలాపురం గ్రామానికి చెందిన బోనాసి వెంకటేశ్‌తో వివాహమైంది. గత రెండేళ్ల క్రితం వెంకటేశ్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఉయ్యాలవాడలోని తన తండ్రి కడుపుల బుచ్చన్న దగ్గర కూలీ పని చేసుకుంటూ జీవనం గడుపుతుంది. తరచూ వచ్చే కడుపు నొప్పికి ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో ఇంటి దగ్గర ఎవరూ లేని సమయంలో ఈ నెల 17న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు గుర్తించి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లో బంజారాహిల్స్‌లో గల టీఎక్స్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. ఈ సంఘటనపై మృతురాలి తండ్రి కడుపుల బుచ్చన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు.

నాలుగు బైకులు, ఒక ఆటో స్వాధీనం

- ఇద్దరు నిందితుల అరెస్టు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ అశోక్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ క్రైం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): దొం గతనాలకు పాల్పడి తప్పించుకుని తిరు గుతున్న ఇద్దరు నిం దితులను పట్టుకుని ఒక బుల్లెట్, మూ డు బైకులు, ఒక ఆ టో స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడారు. అపహరణకు గురైన బుల్లెట్ వాహనం తీ సుకుని అనుమానా స్పదంగా సంచరిస్తుండగా హౌసింగ్‌బోర్డు, లిటిల్ ఫ్లవ ర్ స్కూల్ ముందు పోలీసులు పట్టుకుని విచారించారు. బుల్లెట్ వాహనం గుర్తించారు. పెద్దకొ త్తపల్లి మండలంలోని వావిళ్లబావి గ్రామానికి చెందిన షాగాది యుగంధర్ నాయుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వినోభా నగర్ కాలనీకి చెందిన వేపూరి నీలాంబరిని పట్టుకుని పూర్తిస్థాయిగా విచా రించగా నాగర్‌కర్నూ ల్‌లో గత నెల 29న జిల్లా కేంద్రంలో బుల్లెట్ అపహ రణ గురైన బుల్లెట్ వీ రి దగ్గర లభించింది. దీంతోపాటు వనస్థలిపురంలో ఒక ఆటో మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక బైకు, కల్వకుర్తి పరిధిలో ఒ క బైకు, ఉప్పల పరిధిలో ఒక బైకును అపహరించినట్లు విచారణలో తేలిం ది. వారి వద్ద వాహనాలను స్వాధీనపర్చుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తర లిస్తున్నట్లు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు. ఎస్‌ఐ గోవర్ధన్, రెండవ ఎస్‌ఐ వినో ద్‌కుమార్, సిబ్బంది వెంకటేశ్, రమేష్, భీముడును సీఐ అభినందించారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

మల్దకల్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మం డలంలోని మంగంపేట చెందిన కుర్వ గోపాల్(35) ఆర్థిక ఇబ్బందులతో శనివారం ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నందీకర్ తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి దివ్యాంగుడి మృతి

కేటీదొడ్డి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని మల్లాపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దివ్యాంగుడు మౌలాలీ (30) శుక్రవారం రాత్రి పొలం వద్దకు బహిర్భూమికి వెళ్లా డు. ఇంతలోనే ప్రమాదవశాత్తు బావిలో పడిపోయాడు. శనివారం రైతు కంబయ్య పొలం వద్ద ఉన్న బావి దగ్గరకు వెళ్లగా మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వ గా వారు బయటకు తీసి చూడగా మౌలాలీగా గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వందేహం గణనాయకం



శతాబ్దాలుగా నిత్య పూజలు

» నిమజ్జనం ఎరుగని మట్టి గణనాథులకు పేట నిలయం
» వందల ఏళ్లుగా పూజలు అందుకుంటున్న మట్టి గణనాథులు
» బొజ్జ గణపయ్యలకు వంశపారంపర్యంగా ప్రత్యేక పూజలు

నిత్యపూజలు అందుకుంటూ నిమజ్జనం ఎరుగని మట్టి వినాయకులకు పేట నిలయంగా మారింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను స్థాపించాలని జనులను జాగృతం చేస్తున్న ఈ తరుణంలో శతాబ్దాలుగా నిరంతరం నిమజ్జనం లేకుండా ప్రతినిత్యం విశేష పూజలు అందుకుంటున్న మట్టి వినాయకుల గురించి తెలుసుకుందాం. పేట జిల్లా కేంద్రంలో నిమజ్జనం ఎరుగని మట్టి గణపతుల విషయంలో ఓ ప్రత్యేకత ఉంది. నిజాం పాలన నుంచే ఇక్కడ గణేష్ ఉత్సవాలు వేడుకగా నేటికీ కొనసాగుతూ వస్తుండటం విశేషం. వినాయక చవితి పర్వదినాన భక్తి శ్రద్ధలతో యువజన సంఘాల వారు వాడవాడలా వినాయకులను ప్రతిష్ఠించి కొన్ని ప్రాంతాల్లో మూడ్రోజులు, ఐద్రోజులు, 9 రోజులు, 11 రోజులు పూజలు నిర్వహించి నిమజ్జనం చేయడం సర్వసాధారణం.

నారాయణపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నారాయణపేటలో గణాపత్య ఉపాసన పద్ధతిని ఆచరించేవారి సంఖ్య అధికంగా ఉంది. గణపత్య ఉపాసన చేసేవారు మృత్తిక (మట్టి) వినాయకుడిని చేసి పూజించే పద్ధతి ఉన్న కారణంగా పేటలో ఉన్న గణాపత్య ఆరాధనకు చెందిన కుటుంబాలు దశాబ్దాల కారణంగా ప్రత్యేక పూజలు జరుపుతూ వస్తున్నారు. పేటలో ఊట్కూర్ దత్తప్ప పురోహిత్, గణంజయదీక్షిత్, గవార్ రామప్ప, దేవ్‌జీ ప్రభకర్ కుటుంబాలు పూర్వీకుల నుంచి తరతరాలుగా గణాపత్య ఆరాధకులుగా ఉంటున్నారు.

నిత్యం మట్టి వినాయకుడిని పూజించడం ఆచారంగా ఉండటంతో ఆయా కుటుంబాలలో నిమజ్జనం లేకుండా మట్టి వినాయకులను నిత్యం పూజిస్తూ వస్తున్నారు.



13వ దశాబ్దపు వినాయకుడు

నారాయణపేట పట్టణానికి చెందిన పళ్ల దీక్షిత్ నివాసంలో 13వ దశాబ్దపు అంటే దాదాపు 755 సంవత్సరాల పురాతనమైన మట్టి వినాయకుడు దర్శనమిస్తాడు. నాటి నుంచి నేటి వరకు వంశపారపర్యంగా దీక్షితులు నిత్య పూజలు చేస్తూ వస్తున్నారు. ఈ గణపతిని దర్శించుకోవడానికి సదరు ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. వినాయక చవితి పర్వదినాన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సంకష్ట చతుర్దశి, సోమవారాల్లోనూ పూజలు చేస్తారు.



726 సంవత్సరాల మట్టి వినాయకుడు..

స్థానిక సుభాష్‌రోడ్ సంత్‌మర్ రామాలయ శక్తిపీఠం ఆవరణలో ఊట్కూర్ యజ్ఞ నారాయణ పురోహిత్ నివాసంలో 726 ఏళ్ల పైబడిగా మట్టి వినాయకుడు కొలువై ఉన్నాడు. ప్రాచీన మృత్తికా గణపతిగా పేర్కొన్న ఈ వినాయకుడికి నిత్యపూజలతో పాటు విశేషంగా ప్రతి సంకష్ట చతుర్దశిన ప్రత్యేక పూజలు జరుపుతారు.

356 ఏళ్ల మట్టి వినాయకుడు..

బ్రహ్మణ్ వాడీలోని శాలుబాయి కిశోర్ కుమార్ గవార్ నివాసంలో దాదాపు 356 ఏళ్లుగా పురాతన మట్టి వినాయకుడు ఉన్నాడు. వీరు కూడా తమ పూర్వీకుల నుంచి పరంపరగా మట్టి వినాయకుడిని ఆరాధిస్తూ వస్తున్నారు. శతాబ్దాల క్రితం జీర్ణమైన వేద గ్రంథాలను పొడిగాచేసి మింత్యాలు దంచి ఈ రెండింటి మిశ్రామాన్ని మృత్తికలో కలిపి పూర్వీకులు విగ్రహాన్ని తయారు చేసినట్లు శాలుబాయి గవార్ పేర్కొన్నారు.



405 ఏళ్ల గణపతి..



స్థానిక మూల హనుమాన్ దేవాలయం దగ్గర దేవ్‌జీ నివాసంలో దాదాపు 405 ఏళ్ల పైబడిన పురాతన మట్టి వినాయకుడు కొలువై ఉన్నాడు. తమ పూర్వీకులు ధీరానాథ మహారాజ్ కాలం నుంచి ఈ గణపయ్యకు పూజలు చేస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య

» విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ వెంకటేశ్వరరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

వనపర్తి రూరల్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): భార్య విడిపోవడానికి కారణమణి ఓ వ్యక్తి వృద్ధుడ్ని దారుణ హత్య చేశాడు. భార్య లేక కొడుకులు, బిడ్డలు అందుబాటులో లేక చాలీచాలని జీవితంలో సొంత గ్రామంలో ఉండి బతుకుదెరువు కోసం చిన్నగా గొర్రెల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ సందర్భంలోనే ఆ వ్యక్తి దారుణ హత్యతో ప్రజలను భయాందోళనకు గురిచేసిన ఘటన వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలంలో చోటు చేసుకుంది. వనపర్తి పట్టణ కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్లో పాన్‌గల్ ఎస్సై శ్రీనివాసులు, సీఐ ఆధ్వర్యంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పాన్‌గల్‌కు చెందిన ఎనుముల కిష్టయ్య (68) అతని భార్య గత పది సంవత్సరాల కిందట మృతి చెందింది. తనకున్న ఒక మారుకుడు ఒక కూతురు బతుకుతెరువు కోసం ఇతర ప్రాం తాలకు వలస వెళ్లారు. కిష్టయ్య సొంత గ్రామంలో ఉండి గొర్రెల వ్యాపారం చే స్తూ వచ్చిన కమిషన్‌తో జీవనాన్ని కొన సాగిస్తూ ఉండేవాడు.

ఈ సందర్భంలో అదే గ్రామానికి చెందిన గంగయ్య అనే వ్యక్తి పరిచయమయ్యాడు. గత కొంతకాలంగా గంగయ్య కిష్టయ్యను అదే సందర్భంలో గంగయ్య త మ్ముడు రాములు కూడా పరిచయమయ్యాడు. రాములు, రాములు భార్య కిష్టయ్యతో స న్నితంగా ఉంటూ సరదాగా ఉండేవారు. గత రెండు సంవత్సరాల భార్య విడిపోయి అత్తగారింటికి వెళ్లింది. లేనిపోనీ మాయమాటలు చెప్పి భార్య విడిపోవడానికి కిష్టయ్యనే కారణం అని కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 20న మద్యం తాగి ఇంటికి వెళ్లాడు.. రాత్రి 11 గంటలు దాటిన తర్వాత అందరూ నిద్రిస్తున్న సమయంలో కృష్ణ ఇంటికి వెళ్లి నిద్రపోతున్న కిష్టయ్య తలపై పక్కనే ఉన్న పప్పుగుత్తితో దాడి చేసి, ఊపిరి ఆడకుండా చేశాడు. మృతి చెందాడని తెలిశాక కొంత నగదును తీసుకొని దాడి చేసిన పప్పుగుత్తిని పక్కనే ఉన్న పైపులైన్లో వేసి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు చుట్టుపక్కల ఉన్న ప్రజలు మృతి చెందిన కిష్టయ్యను చూసి తన కుమారునికి సమాచారం అందించారు. కుమారుడు శివ స్వగ్రామానికి వచ్చి మా నాన్న మృతికి కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

పాన్‌గల్ ఎస్‌ఐ శ్రీనివాసులు, సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఐదు బృందాలుగా ఏర్పడి విచారణ ముమ్మరం చేశారు. అనుమానం ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాన్ని రాములు ఒప్పుకున్నాడు. అతడిని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

జోగుళాంబ ఆలయంలో చండీహోమాలు

» ఆలయాల్లో భక్తుల రద్దీ



చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

అలంపూర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): అలంపూర్ పుణ్యక్షేత్రమైన అష్టాదశ శక్తి పీఠం జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాల్లో అమావాస్య, శ్రావణ మాసం చివరి వారం సందర్భంగా అమ్మవారి యాగశాలలో శనివారం చండీహోమాలు నిర్వహించారు. ప్రతి అమావాస్య, పౌర్ణమి, శుక్రవారాల్లో నిర్వహించే చండీహోమాల్లో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. శ్రావణమాసం చివరి వారం కావడంతో సుదూర ప్రాంతాల నుంచే కాక, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా రావడంతో భక్తుల రద్దీ నెలకొంది. ముందుగా భక్తులు తుంగభద్ర నది పుష్కర ఘాట్లో స్నానాలు చేసి, స్వామి వారి ఆలయంలో గణపతి పూజ, అభిషేకం, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన చేశారు. చీర, వడిబియ్యం, త్రిశతి ఖడ్గమాలలు సమర్పించి మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు పొందారు.

కొండారెడ్డిపల్లికి మరో 300 ఇందిరమ్మ ఇళ్లు

అచ్చంపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి మరో 300 అదనపు ఇందిరమ్మ ఇళ్లు అవసరముందని ప్రభుత్వాన్ని గ్రామస్థులు కోరగా, ఇందుకు గాను ఎస్‌ఆర్‌క్యూ కింద మరో 300 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ తెలంగాణ హౌసింగ్ కార్పోరేషన్ లిమిటెడ్ జీవో నెంబరు 389 ద్వారా మంజూరు చేస్తూ శనివారం విడుదల చేసింది. ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గానికి మొదటివిడతగా 3500 మంజూరు చేయగా, అదనంగా మరో 300 ఇళ్లు మంజూరు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

మత్స్య శాఖ అభివృద్ధి అధికారిపై చర్యలు తీసుకోవాలి



ఎఫ్‌డీవో రజినీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగిన జిల్లా సొసైటీ సభ్యులు

అచ్చంపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ రజినిపై చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. అచ్చంపేట మండలం బ్రాహ్మణపల్లి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం వద్ద శనివారం జిల్లా సొసైటీ జనరల్ బాడీ సమావేశంతో పాటు చేప పిల్లల పెంపకంపై ఎఫ్‌డీవో రజిని ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఛైర్మన్ ఆంజనేయులుతో పాటు డైరెక్టర్లకు ఎలాంటి సమాచారం లేకుండా ఏకపక్షంగా సమావేశాన్ని నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమావేశాన్ని బహిష్కరించి అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆందోళనకు దిగారు. జిల్లా కార్యాలయంలో చిన్న చిన్న పనులకు సైతం మత్స్యకారులను ఎఫ్‌డీవో వేధిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని సొసైటీలలో గ్రూపులుగా చేసి ప్రతీ సొసైటీని విచ్ఛిన్నం చేస్తున్నారని, ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు దిగిన మత్స్యకారులను అచ్చంపేట ఎస్సై విజయ్ భాస్కర్ అక్కడకు చేరుకొని ఆందోళనను విరమింపజేశారు. మార్కెట్ వైస్ చైర్మన్ వెంకటయ్య, జిల్లా డైరెక్టర్లు వెంకటయ్య, సత్యం, ఈశ్వర్, బాలచందర్, నరేష్, అల్లాజీనిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఔన్నత్యాన్ని చాటాలి

» పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్



ప్రీఆర్‌డీ సెలక్షన్స్‌లో మాట్లాడుతున్న పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్

పాలమూరు యూనివర్సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని చాటాలని పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. శనివారం పీయూలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో ప్రీఆర్‌డీ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. సెలక్షన్స్‌ను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పరేడ్‌కు సెలక్ట్ కావడం ద్వారా విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని కలిసే అద్భుతమైన అవకాశం లభిస్తుందని అన్నారు. అనంతరం రీజినల్ కో ఆర్డినేటర్ సైదా మాట్లాడుతూ విద్యార్థుల ఎత్తు, రన్నింగ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రవీణ్యం, పరేడ్ ముఖాముఖి పరీక్షలలో అర్హత సాధించిన విద్యార్థులను సెలక్ట్ చేస్తామని తెలిపారు. పీయూ ఎన్‌ఎస్‌ఎస్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్స్ వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను బలోపేతం చేద్దాం

» అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



కోస్గి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన కడా మండలాల సమావేశంలో పాల్గొన్న నారాయణపేట, వికారాబాద్ జిల్లాల అధికారులు

కోస్గి రూరల్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): కడా మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేద్దామని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కడా మండలాల విద్యాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడా పరిధిలోని కోస్గి, మద్దూర్, గుండుమాల్, కొత్తపల్లి, కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల్ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు, ఎఫ్‌ఆర్‌ఎస్, యూడైస్, ఆపార్ జనరేట్, డ్రాప్ బాక్స్ విద్యార్థుల వివరాలు, ల్యాబ్‌ల ఏర్పాటు, అదనపు తరగతి గదులు వంటి పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. తమ పరిధిలోని పాఠశాలల్లోని సమస్యలపై ఎంఈవోలు సమగ్ర నివేదిక అందించాలని కోరారు. నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, నారాయణపేట జిల్లా డీఈవో గోవిందరాజులు, వికారాబాద్ డీఈవో రేణుకా దేవి ఆయా మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి రావాలి

» డీవైఎస్‌వో శ్రీనివాస్
» ఉత్సాహంగా ఇషా ఫౌండేషన్ వాలీబాల్ పోటీలు



మాట్లాడుతున్న డీవైఎస్‌వో శ్రీనివాస్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులు వెలు గులోకి రావాలని డీ వైఎస్‌వో శ్రీనివాస్, డీఎఫ్‌వో సత్యనారా యణ అన్నారు. ఇ షా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో శనివారం జి ల్లా కేంద్రంలోని స్టే డియం మైదానంలో 16 గ్రామోత్సవ గ్రామీణ జిల్లా స్థాయి పురుషుల వాలీబాల్ ప్రీమియర్ లీగ్ నిర్వహించారు. పోటీలను డీవైఎస్‌వో శ్రీనివాస్, డీఎఫ్‌వో సత్యనారయణ, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి హాజరై ప్రారంభించారు. విజేతకు రూ.10వేలు, రన్నర్ జట్టుకు 7వేలు, మూడో స్థానం జట్టుకు 5వేలు, 4వ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 3వేల నగదు ట్రోఫీ అందజేయనున్నారు.

విజేత, రన్నర్ జట్లు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాయి. ఉమ్మడి జిల్లా నుంచి 22 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. జిల్లా వాలీబాల్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నవీరయ్య, పీడీలు వేణుగోపాల్, రాంచందర్, నిరంజన్‌రావు, వడెన్న, ముస్తాఫా, ఇషా వాలంటీర్లు రమేష్, గిరిధర్ పాల్గొన్నారు.

బైక్ చోరీ

అలంపూరుచౌరస్తా, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఉండవల్లి మండల పరిధిలోని జోగుళాంబ రైల్వే హాల్ట్ వద్ద పెట్టిన బైక్ చోరీకి గురైందని ఓ పంచాయతీ సెక్రటరీ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ తెలిపారు. ఉండవల్లి పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న రవితేజ అనే ఉద్యోగి ఈ నెల 15న రైల్వేస్టేషన్ వద్ద బైక్ పెట్టి విధులకు వెళ్లాడు. సాయంత్రం వచ్చి చూస్తే బైక్ కనిపించలేదు. ఆరా తీసినా ప్రయోజనం లేకపోవడంతో శనివారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళ రిమాండ్

ఊర్కొండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): వృద్ధుడి మృతికి కారకురాలైన మహిళను కల్వకుర్తి కోర్టులో శనివారం హాజరు పరుచగా మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించినట్లు కల్వకుర్తి సీఐ నాగార్జున తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జమ్ము లక్ష్మీదేవమ్మ గురువారం రాత్రి వృద్ధుడిపై దాడి చేయగా మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా నిందితురాలిని కోర్టులో హాజరు పరుచగా కల్వకుర్తి కోర్టు మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారని పేర్కొన్నారు.

సంగంబండ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

మక్తల్‌రూరల్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మక్తల్ మండలంలోని సంగంబండ జలాశయం ఒక గేటు ద్వారా అధికారులు నీటిని విడుదల కొనసాగించారు. ఎగువ నుంచి పెద్ద వాగుకు వరద నీటి ఉధృతితో శనివారం ఒక గేటుతో దిగువకు నీటిని విడుదల చేశారు. 500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 500 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉందని ఇరిగేషన్ డీఈఈ సురేష్ తెలిపారు.

ఇంటర్వ్యూ..

మోతాదుకు మించి యూరియా వాడొద్దు

- దీప్తి, ఏవో, ఊర్కొండ



ఊర్కొండ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): పంటలకు మోతాదుకు మించి యూరియా వాడరాదని ఏవో దీప్తి అన్నారు. యూరియా మోతాదుకు మించి వాడితే పంట దిగుబడి తగ్గి రైతులకు నష్టం వాటిల్లుతుందని, అదేవిధంగా భారీ వర్షాల కారణంగా పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలు వెల్లడించారు.

మండలంలో యూరియా నిల్వల కొరత ఉందా ?

మండలంలో యూరియా కొరత లేదు. గతేడాది రైతులు 151 టన్నుల యూరియాను వినియోగించుకుంటే, ఈ వర్షాకాలంలో ఇప్పటి వరకు 427మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు వినియోగించుకున్నారు. అయినప్పటికీ రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది.

భారీ వర్షాల వల్ల పంటలకు ఏమైనా నష్టం వాటిల్లుతుందా ?

భారీ వర్షాల వల్ల పంటలు నీట మునిగి నష్టం వాటిల్లుతుంది. పంట పొలాల్లో నుంచి మురుగు నీటిని త్వరగా తీసివేయాలి.

పత్తిలో ఎలాంటి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి?

వర్షాల వలన పత్తిలో వడతెగులు తేలికగా ఆశిస్తుంది. దీని నివారణకు వడ తెగులు సోకిన మొక్కల మొదళ్ల దగ్గర మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును లీటర్ నీటిలో కలిపి వారంలో రెండుసార్లు పోయాలి.

పంట త్వరగా కోలుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి ?

పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీకె ఒక కిలోఎకరానికి లేదా 500 ఎంఎల్ నానో యూరియా ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

న్యూస్ బాక్స్

నీటి పన్నును ఆన్‌లైన్‌లో చెల్లించాలి

- మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి

కందనూలు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : వంద రోజుల ప్రణాళికలో భాగంగా మునిసిపల్ పరిధిలో ఉన్న మిషన్ భగీరథ, మునిసిపల్ నల్ల కనెక్షన్లను ఆన్‌లైన్ చేశామని మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహయజమానులు నీటి పన్నును నేరుగా ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చునని లేదా మునిసిపల్ కార్యాలయంలోని కౌంటర్‌లో చెల్లించవచ్చని తెలిపారు. ఇదివరకే నీటి పన్నును మాన్యువల్ రిసెప్ట్ ద్వారా చెల్లించినట్లయితే అట్టి వివరాలను మునిసిపల్ కార్యాలయంలో సమర్పించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలి

- మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గణేష్

అచ్చంపేటటౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతీ ఒక్కరు సహకరించాలని మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గణేష్ అన్నారు. శనివారం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలోని వ్యాపారులు, కూరగాయల వ్యాపారులు సింగిల్ యూస్ ప్లాస్టిక్, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని తెలిపారు. వాటికి ప్రత్యామ్నాయంగా జ్యూటు, క్లాత్ బ్యాగులు వాడాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టును పరిశీలించిన అధికారులు

అచ్చంపేట రూరల్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని బక్కలింగయ్యపల్లి మర్లపాడుతండా ముత్యాల గుడివద్ద కల్వర్టు రోడ్డుకిరువైపులా మట్టి కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఆర్‌అండ్‌బీ డీఈ జలంధర్ శనివారం కల్వర్టును పరిశీలించి వెళ్లారు. కల్వర్టు వెంటనే మరమ్మతులు చేసి రహదారి సౌకర్యం కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

రేషన్‌కార్డులు పంపిణీ

చారకొండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తుర్కలపల్లి పంచాయతీలోని బొమ్మలగుడిసెలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరైన రేషన్‌కార్డులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత, కాంగ్రెస్ నాయకులు బొడ్డు దశరథం, కట్ట సహదేవ్, చిత్తారి సాయిలు, కావలి ఈదమయ్య, కారింగ్ కృష్ణయ్య, పెద్దాపురం జగన్, చిత్తారి పరంధాములు, శ్రీశైలం, పర్వతం రాములు, చిత్తారి ఆంజనేయులు, కొండపల్లి బంగారి, చిత్తారి వెంకటేష్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మహాచండీ హోమం

తిమ్మాజిపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అప్పాజీపల్లి శివారులో నరసన్నగుట్టపై స్వయంభుగా వెలిసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో శనివారం అమావాస్యసందర్భంగా మహాచండీ హోమం వేద పండితులు కృష్ణమూర్తి శర్మ భక్తిశ్రద్ధలతో జరిపించారు. భక్తులు శ్రీలక్ష్మీనరసింహస్వామికి మహాలక్ష్మీ అండాలమ్మ అమ్మవార్లకు శ్రీఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుక వివేక్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని భక్తులకు అన్నదానం చేశారు. వేదపండితులు గంగాధర్‌శర్మ, హరిశర్మలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు చిలుక సురేందర్ రెడ్డి, అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, ఎల్లారెడ్డి, చంద్రమౌళిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తరం మారినా విద్య విలువ మారదు

- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి

కందనూలు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : తరం మారినా విద్య విలువ మారదని, ప్రతీ విద్యార్థి విజ్ఞానార్జనతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీపురంరోడ్డులో గల డిగ్రీ కళాశాలను విద్యార్థుల ఆహ్వానం మేరకు శనివారం ఎమ్మెల్యే సందర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూచకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాలకు 15 గ్రీన్ బోర్డులను అందజేశారు. ఎమ్మెల్యేను అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమ్మాజిపేట, తాడూరు, తెలకపల్లి మండలాలకు సంబంధించిన పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే లక్ష్యం

బిజినేపల్లి : రాష్ట్రంలో రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్గొండ గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి భూమి పూజ, నూతన గ్రామ పంచాయతీ భవనం, పల్లె దవాఖాన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి శనివారం ప్రారంభించారు. అలాగే బిజినేపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ, ఆనందగిరి గుట్టపై నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్ భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణారావు, స్థలదాత లగిశెట్టి వెంకటస్వామి, నగేష్, మల్లేష్, తిరుపతయ్య గౌడ్, ఈర్ల శ్రీకాంత్, మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మిద్దె రాములు, రామచందర్, అమృత్‌రెడ్డి, కర్నాటి తిరుపతయ్య, వెంకటేష్ గౌడ్ ఉన్నారు.

ఆర్‌ఐ స్టోర్‌ను ప్రారంభించిన ఎస్పీ

నాగర్‌కర్నూల్ క్రైం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఆర్‌ఐ స్టోర్‌ను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శనివారం ప్రారంభించారు. అదేవిధంగా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో పోల్ లైట్లను ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ ఆర్‌ఐ స్టోర్‌లో ఆర్మ్ రిజర్వ్ ఫోర్స్‌కు సంబంధించిన వివిధ రకాల పోలీస్ సామగ్రిని భద్రపరిచి ఏమైనా అత్యవసర అవసరం ఉన్నప్పుడు వాటిని ఉపయోగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ జగన్, ఎస్‌ఐ గోవర్ధన్, ఆర్‌ఎస్‌ఐలు గౌస్‌పాషా, కల్యాణ్, ప్రశాంత్, శివాజీలతో పాటు 50మంది ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఆర్‌ఐ స్టోర్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

రక్తదాతలందరూ ప్రాణదాతలే

- కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : రక్తదాతలందరూ ప్రాణదాతలేనని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అనారోగ్యానికి గురై ఆపదలో ఉన్నప్పుడు రక్తం మనుషుల ప్రాణాలను కాపాడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని పీసీబీ సభ్యుడు ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మెరుగైన సేవలే లక్ష్యం : ఎమ్మెల్యే

వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది పని చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.2.8 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల రాములు, నాయకులు జమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, విజయ్‌కుమార్‌రెడ్డి, భూపతిరెడ్డి, రవి, లింగారెడ్డి, సంతుయాదవ్, మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం, బ్రహ్మకుమారీస్ అక్కయ్యలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే వంశీకృష్ణ

వంగూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం విద్యా అభివృద్ధికి, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం వంగూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బోధన అభ్యాసన సామగ్రి మేళా కార్యక్రమానికి ఎమ్మెల్యే, డీఈవో రమేష్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యుడు కేవీఎన్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్ర మంలో ఎంఈవో మురళీమోహనాచారి, హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మేళా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బాధిత కుటుంబానికి పరామర్శ

ఉప్పునుంతల : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) జైపాల్‌రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రారెడ్డి మృతి చెందగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, కలెక్టర్ బదావత్ సంతోష్, విద్యాకమిషన్ మెంబర్ చారగొండ వెంకటేష్ శనివారం స్వగ్రామమైన మండల పరిధిలోని తిరుమలాపూర్‌కు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రామచంద్రారెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, అనంతరెడ్డి ఉన్నారు.

వెండి మకర తోరణాల బహూకరణ



వెంకన్న స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అనంత నరసింహారెడ్డి దంపతులు

బిజినేపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వట్టెంలోని గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామికి వెండి మకర తోరణాలను తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ అనంత నరసింహారెడ్డి, సుకన్య దంపతులు, హైకోర్టు న్యాయవాదులు అనంత క్రాంతిరెడ్డి, కీర్తిరెడ్డి దంపతులు శనివారం బహూకరించారు. ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న దాతలకు ఆలయ వ్యవస్థాపక సభ్యుడు సందడి ప్రతాప్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు కొల్లాపూర్‌కు మంత్రి జూపల్లి రాక

కొల్లాపూర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్‌కు ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వస్తున్నారని సింగిల్‌విండో డైరెక్టర్ పసుపుల నర్సింహ తెలిపారు. కొల్లాపూర్ పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. మంత్రి పర్యటన సందర్భంగా పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

బోధనాభ్యసన సామగ్రి మేళా

చారకొండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జడ్పీఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనాభ్యాసన సామగ్రి (టీఎల్‌ఎం)మేళా కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ అద్దంకి సునీత, ఎంపీడీవో శంకర్‌నాయక్ హాజరై ప్రారంభించారు. ఎంఈవో ఝాన్సీరాణి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్‌ఎంను ఉపయోగించడం ద్వారా బోధనాభ్యసన ప్రక్రియ సులభతరం అవుతుందని అన్నారు. బహుమతులు పొందిన అన్ని పాఠశాలలకు ఎంఈవో ఝాన్సీరాణి, కాంప్లెక్స్ హెచ్‌ఎం భగవాన్‌రెడ్డి ప్రశంసా పత్రాలతో పాటు మెమెంటో ఇచ్చారు. కార్యక్రమంలో మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించాలి

- జిల్లా సెషన్స్ కోర్టు న్యాయాధికారి డి.రమాకాంత్

కందనూలు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయాధికారి డి.రమాకాంత్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో పోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలలోపు తక్కువ వయస్సున్న బాలికలపై అత్యాచారానికి పాల్పడితే నిందితులకు కఠినమైన శిక్ష ఉంటుందన్నారు. మైనర్ బాలికలను శారీరకంగా, మానసికంగా వేధించే వాళ్లకు కఠిన శిక్షలు ఉంటాయన్నారు. అదేవిధంగా పోక్సో చట్టాలపై సమాజంలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వెంకట్రామ్, జూనియర్ సివిల్ జడ్జి శృతి దూత, పోలీస్ ఆఫిషియల్స్ వై.లక్ష్మణరావు, చీఫ్ పర్సన్ సీడబ్ల్యూసీ శ్రీశైలంగౌడ్, సీడీపీవో గిరిజ, ప్రీతి, జేజేబీ మెంబరు, సఖి కేంద్రం అధికారులు, భరోసా కేంద్రం అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ తదితరులు పాల్గొన్నారు.

రెండు యూరియా దుకాణ యజమానులపై చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్‌రావు

కందనూలు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రెండు ఎరువుల దుకాణాల యజమానులపై చర్యలు తీసుకున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్‌రావు శనివారం తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగార్జున ఫర్టిలైజర్ షాపు యజమాని అధిక ధరలకు యూరియాను విక్రయించినట్లు విచారణలో తేలడంతో ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన అరుణోదయ ఫర్టిలైజర్ షాపు యజమాని అధిక ధరలకు విక్రయిస్తూ యూరియాను తనషాపునకు రాకముందే ఇతర వాహనాల్లో తరలించినందుకు అతని వద్ద స్టాక్ రిజిస్టర్‌లో ఎలాంటి పట్టిక రూపొందించకపోవడంతో అతని షాపునకు 15రోజుల పాటు సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు అధిక మోతాదులో యూరియా వాడవద్దని ఆయన సూచించారు. రైతులకు జిల్లాలో సరిపడు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మరికొంత యూరియా వస్తుందని ఆయన పేర్కొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

- అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి కృష్ణమూర్తి

కందనూలు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : అగ్ని ప్రమాదాలపై విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలని అగ్ని మాపక శాఖ అధికారి కృష్ణమూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రిన్సి, ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు స్థలం అప్పగించాలి : ఏబీవీపీ

కందనూలు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : ఆక్రమించిన ప్రభుత్వ డిగ్రీ(ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలకు సంబంధించిన మైదాన స్థలాన్ని తిరిగి కళాశాలకు అప్పగించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంగనమోని బంగారుబాబు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డికి ఏబీవీపీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజిద్దాం

కల్వకుర్తి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని కల్వకుర్తి మాజీ కౌన్సిలర్ భవాండ్ల మంజులమధు అన్నారు. కల్వకుర్తిలోని 14వ వార్డులో వినాయక చవితిని పురస్కరించుకుని శనివారం మట్టి వినాయక విగ్రహాలను వారు పంపిణీ చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కల్వకుర్తి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని జిల్లెల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన రాములమ్మ కుటుంబ సభ్యులను ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల రాములు శనివారం పరామర్శించారు. వారికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు రమేష్‌నాయక్, రవిగౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి, బాలజంగయ్య, రవి, పాండురంగారెడ్డి, ఇంద్రమ్మ, మల్లయ్య పాల్గొన్నారు.

హిందూ సమాజాన్ని రక్షించుకుందాం

- పాలమూరు విభాగ్ ప్రముఖ్ రాము

వెల్దండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : సమసమాజ ధర్మాన్ని పాటించే హిందూ సమాజాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతని పాలమూరు విభాగ్ బౌదిక్ ప్రముఖ్ భోగరాజు రాము అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖండ్ (మండల) పరిధిలోని స్వయంసేవక్‌ల విస్తృతస్థాయి సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా సహకార్యవాహ సంగిశెట్టి చంద్రశేఖర్, ఖండ కార్యవాహ రాజ్‌కుమార్, విభాగ్ బౌదిక్ ప్రముఖ్ భోగరాజు రాములు హాజరయ్యారు. హిందూ ధర్మాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విద్రోహశక్తులు ఎన్నో కుట్రలు పన్నుతున్నాయని, వాటిని ప్రతీతి హిందూవాది తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఖండకార్యవాహ శోభన్‌బాబు, మాజీ ఎంపీటీసీలు చిందం కృష్ణయ్య, చక్రవర్తిగౌడ్, కృష్ణారెడ్డి, విజేందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కుర్మిద్ద యాదగిరి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మల్లేష్, పాండు, వేణుగోపాలచారి, దేవేందర్, జంగయ్య, పాండు ఉన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జాపై ఫిర్యాదు

పెంట్లవెల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో సర్వే నెంబర్ 20లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి కొంత మంది వ్యక్తులు కంచెవేశారని మంచాలకట్ట మాజీ ఉపసర్పంచు గోపీనాయుడు ఆధ్వర్యంలో తహసీల్దార్ విజయసింహకు వినతి పత్రం ఇచ్చారు. గతంలో పుష్కరాల కోసమని వినియోగించామని వారు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ స్థలాన్ని గ్రామ పంచాయతీకే ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు కొత్త శివుడు, గోవిందు, కురుమయ్య, చంద్రయ్య, కురుమూర్తి, తిరుపతయ్య ఉన్నారు.

ఇంకుడు గుంత పనులు ప్రారంభం

మన్ననూర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాలలో ఇంకుడు గుంత నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఎమ్మెల్యే నిధులు రూ. లక్షావెయ్యితో చేపట్టనున్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ నంది హన్మంత్‌రెడ్డి, ఎంఈవో బాలకిషన్, పంచాయతీ కార్యదర్శి భీముడు, మాజీ ఎంపీటీసీలు దాసరి శ్రీనివాసులు, బాలమ్మ, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహీం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అమ్రాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే వంశీకృష్ణ నిధులు రూ.10లక్షలతో మండల కేంద్రంలోని జామే మసీద్ సమీపాన సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినారాయణగౌడ్, మజీద్ కమిటీ అధ్యక్షుడు దస్తగిరి, ముస్లిం మైనార్టీ నాయకులు ముఖరం ఖాన్, నాయక్ సర్దార్, నిరంజన్, షమీం, జమీల్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు చెస్ బోర్డులు పంపిణీ

కొల్లాపూర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు ఎన్ఆర్‌ఐ ఫోరం (యూఎస్‌ఏ) సహకారంతో ఆర్‌ఐడీ పూర్వ విద్యార్థులు కొల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెస్ బోర్డులను పంపిణీ చేశారు. కొల్లాపూర్‌లోని ఆర్‌ఐడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లకు (పీడీలు) చెస్ బోర్డులను అందజేశారు. ఎంఈవో ఇమ్మాన్యుయేల్, పాలమూరు ఎన్నారై ఫోరం యూఎస్‌ఏ కోఆర్డినేటర్ రవి ప్రకాష్ మేరేడ్డి, జిల్లా కోఆర్డినేటర్ రమేష్‌రెడ్డి, ఆర్ ఐడీ పూర్వ విద్యార్థుల ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్ రావు, క్రియాశీలక పూర్వ విద్యార్థులు విమల , సత్యనారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు. కొల్లాపూర్ మండల పాఠశాలలకు చెస్ బోర్డులను ఉదారంగా స్పాన్సర్ చేసిన స్పాన్సర్ తిలక్ రంగినేని (అమెరికా)కు, ఆర్‌ఐడి పూర్వ విద్యార్థుల అధ్యక్షుడు సాయి ప్రసాద్ లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



చెస్ బోర్డులను పంపిణీ చేస్తున్న ఆర్‌ఐడీ పూర్వ విద్యార్థులు

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొక్తాల రేణయ్య

అచ్చంపేటటౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీలను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొక్తాల రేణయ్య అన్నారు. శనివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ నెల రూ.2500 ఇస్తామని మహిళలను మోసం చేసిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి అఖిల్‌రెడ్డి, నాయకులు బాలకృష్ణ, కమల, చందులాల్, రంగినేని రవీందర్, తిరుపతయ్య, కాశన్న, దేవేందర్‌రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు

సీపీఎస్‌ను రద్దు చేయాలి

- పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కమలాకర్‌రావు

కందనూలు/ చారకొండ/ వెల్దండ/ తాడూరు/ తిమ్మాజిపేట/ ఉప్పునుంతల/ ఊర్కొండ/ అమ్రాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను వెంటనే అమలు చేయాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కమలాకర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు కోసం సెప్టెంబరు 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నా పోస్టర్‌ను తహసీల్దార్ అద్దంకి సునీత, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంఈవో ఝాన్సీరాణి, కాంప్లెక్స్ హెచ్‌ఎం భగవాన్‌రెడ్డిలు ఆవిష్కరించారు. మహాధర్నాలో సీపీఎస్, ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు జంగునాయక్, సుధాకర్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, గీత, ప్రశాంత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహాధర్నా పోస్టర్‌ను విడుదల చేస్తున్న తహసీల్దార్ సునీత, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఉపాధ్యాయులు

● కందనూలులో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి ఆధ్వర్యంలో సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయ అడ్మినిస్ట్రేట్ అధికారి చంద్రశేఖర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ● వెల్దండలో సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ తెలంగాణప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆర్‌ఐ శంకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ● తాడూరులో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ● తిమ్మాజిపేటలో సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ తపస్ మండల శాఖ అధ్యక్షుడు నిరంజన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రామకృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ● ఉప్పునుంతలలో సీపీఎస్‌ను రద్దు చేసేవరకు పోరాటం చేస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల అధ్యక్షుడు రాజేశ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ వినతిపత్రం అంజేశారు. ● ఊర్కొండ : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధాన అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ● అమ్రాబాద్‌లో తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు భరత్, భాస్కర్, విష్ణు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఎస్కే రావుఫ్‌కు వినతి పత్రం అందజేశారు.

గొప్ప నేతను కోల్పోయాం

- విప్లవ పోరాట యోధుడు సురవరం సుధాకర్‌రెడ్డి మరణం తీరని లోటు

- సీపీఐ రాష్ట్ర నాయకుడు కందాల రామకృష్ణ

- జిల్లా వ్యాప్తంగా నాయకుల నివాళి

కందనూలు/ కల్వకుర్తి/ పెద్దకొత్తపల్లి/ అచ్చంపేటటౌన్/ తాడూరు/ చారకొండ/ బిజినేపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : పీడిత వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితకాలం పని చేసిన గొప్ప నేత సురవరం సుధాకర్‌రెడ్డి అని, అలాంటి నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర నాయకులు కందాల రామకృష్ణ, జి.ఉసేనయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. సురవరం కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం పని చేసే కమ్యూనిస్టు పార్టీ నేతగా తన జీవితకాలం కృషి చేసిన తెలంగాణ మట్టి బిడ్డ సురవరం అని నాయకులు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజానేతగా గొప్పపేరు సంపాదించుకున్నారన్నారు.

● నాగర్‌కర్నూల్‌లో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు వార్ల వెంకటయ్య ఆధ్వర్యంలో స్థానిక బీఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద సువరం సుధాకర్‌రెడ్డి ఫ్లెక్సీకి ఘనంగా నివాళులర్పించారు. ● అచ్చంపేటలోని అమరవీరుల స్తూపం వద్ద సీపీఐ నేత సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో నాయకులు నివాళ్లు అర్పించారు. ● తాడూరులో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొమ్ము భరత్ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్‌రెడ్డి ఫ్లెక్సీని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ● చారకొండ అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఐ మండల కార్యదర్శి ఏసారపు అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ● బిజినేపల్లిలోని పూలే, అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఐ మండల కార్యదర్శి కృష్ణాజీ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ● కల్వకుర్తి పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కౌకుంట్ల కేశవులుగౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి పరశు రాములు ఆధ్వర్యంలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి మాలలు వేసి నివాళులర్పించారు. ● తెలకపల్లిలోని వివేకానంద చౌరస్తాలో సీపీఐ నాయకులు కేశవులు గౌడ్ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.



నాగర్‌కర్నూల్‌లో అంబేడ్కర్ విగ్రహం ముందు సుధాకర్‌రెడ్డి ఫ్లెక్సీకి నివాళ్లర్పిస్తున్న సీపీఐ నాయకులు